# టిక్కెట్టులేని ప్రయాణీకులు

ద్రోణంరాజు కృష్ణమోహన్

పరంధామయ్య ఆలోచనలకు తీవ్ర విఘాతం కలిగింది, తలుపుమీద చప్పుడు వినబడే సరికి లేచివెళ్ళి నెమ్మదిగా తలుపు తీశాడు

"ఏం సుబ్బయ్యా రా.. " ఆహ్వానించాడు గౌరవంగా సుబ్బయ్యను చూసి

"ఏం జేత్తన్నారు?" తీరికగా కూర్చుంటూ పొగాకు చుట్ట చుట్టుతూ అన్నాడు సుబ్బయ్య

"ఆలోచిస్తున్నా" పరంధామయ్య తేలికగా ముక్తసరిగా జవాబిచ్చాడు కిటికీగుండా చూస్తూ

"ఎలక్షనేనా!" చుట్ట ముట్టించి నవ్వుతూ అన్నాడు.

"తస్సాదియ్య అదే నయ్యా!ఎవడూ మనల్ని పిలిచేట్లు లేదీ సారి" విచారంగా అదో మోస్తరుగ అన్నాడు పరంధామయ్య

"బలేవాడవుళ్లే కొత్త గొడవ శెయ్యవయ్యా నల్లురి దగ్గిరి కెల్లి"

"చేస్తేనే గాని లాభంలేదు" సమర్థించాడు పరంధామయ్య

"కొత్తే మన సంగతి గూడా జూడు" వినయపూర్వకంగా అడిగాడు సుబ్బయ్య

"సర్లె! నా కొకటి లేదుగాని నువ్వగూడానా నా వెంట!" నసిగాడు పరంధామయ్య

"అద్గో ఆ మాటె ఒద్దన్న! నా ఎనకాల గూడా వో రెండొందలమందున్నారు. నీకు తెలిదూ?"

"ఆ తెలుసు నాకే దమ్మిడి గిట్టుబాటు కాదు అయినా చూస్తాలే మరి వోట్లన్నీ నేను చెప్పినట్లే సుమా?"

"ఆ చంగతి నాకు తెలిదంట! మాట తప్పతానా!" తన నిజాయితీ అంతా చెప్పకున్నాడు

* * *

మూడు రోజులు గడిచాయి మాజీ కాంగ్రెసు, మాజీ ప్రజాపార్టీ, మాజీ స్థానిక రైతు బాంధవుడూ, ప్రస్తుత పత్రికా విలేఖరి, శాశ్వత సర్వపక్ష ఎన్నికల ఏజెంటు, అయిన సదరు పరంధామయ్య ఒక రోజు హఠాత్తుగ కాంగ్రెసు కార్యాలయంలో ప్రత్యక్షమయ్యాడు కాంగ్రెసు అభ్యర్థిగ నిర్ణయం కాగల అవకాశంకోసం ఎదురుచూసే చలమయ్య బావమరది రత్తయ్య పేపరు తిరగేస్తున్నాడు

"రా పరంధామయ్యా కూర్చో" పిలిచాడు

'మీ బావేడీ' అడిగాడు

"జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు, సెక్రటరీ, వొస్తే వెంటవెళ్ళాడులే రెడ్డిగారి దగ్గరకు"

"అయితే రెడ్డి అంటున్నావు మరి మీ బావ సంగతి?" కుతూహలంతో ప్రశ్నించాడు.

"తేలిపోతుందివ్వాళ"

'అయితే మరి మన సంగతి చెప్పావా?"

"ఎక్కడా! తీరుబడిలేదు"

"అవునులే మావోట్లు మీకెందుకు? ఆ ప్రజాసోషలిస్టుపార్టీ వాడో కమ్యూనిస్టో గెలిస్తే మీకు సంతోషంగా వుంటుంది"

"అదేమన్న మాటలే నీక్రింద దాదాపు వేయి వోట్లవరకు వున్నట్లున్నాయి"

"లెఖ్ఖ పెడితే 1500 దాటుతుంది ఇది వరకు మున్సిపల్ ఛెయిర్మన్ని, మున్సిపాలిటీని మా పత్రికలో ఏకించేశాను నీకు తెలియదూ!"

"తెలియకేంగాని....ఈ సారి కాంగ్రెసు పేరు చెపితేనే గెలిచేటట్లుంది వ్యవహారం. అందుకనే మా బావ ప్రజాపార్టీ వదలి కాంగ్రెసులో చేరాడు"

"పార్టీలు మారిస్తే వోట్లు అసలు రావు. ప్రజలకు బుర్రలు లేవనుకున్నావేమిటి?" ప్రజా చైతన్యం గురించి లెక్చరిచ్చాడు.

"నువ్వు లక్షచెప్పు పరంధామయ్యా! ఈ సారి నీకు కించిత్తుకూడా అవకాశం లేదు. రెండేళ్ల క్రింద అసెంబ్లీ ఎన్నికలప్పుడు నాలుగైదువేలు వెనకేసుకున్నావు ఈ సారి ఛాన్సులేదు ఇక మాబావని కూడా కలుసుకోనక్కర్లేదు" ఖచ్చితంగా చెప్పాడు రత్తయ్య

"సరే కాని, మనకి సున్న చుట్టడానికి మీరంతా కూడబలుక్కున్నారన్నమాట నేను ప్రజాసోషలిస్టుపార్టీతో గాని కమ్యూనిస్టులతో గాని కలిసినా లేదా స్వతంత్రంగా నిలబడ్డా కాంగ్రెసు ఏమవుతుందో తెలుసా" గట్టిగా చెప్పి మరీ వెళ్ళిపోయాడు.

రత్తయ్య నవ్వుకున్నాడు

* * *

పది రోజులు గడిచాయి పరంధామయ్య ప్రజాసోషలిస్టుల్ని కలుసుకున్నాడు

"మేము యీసారి కమ్యూనిస్టులతో కలిసి ఏర్పాటు చేసుకుంటున్నాం' ఒప్పందం వివరాలన్నీ చెప్పాడు స్థానికశాఖకార్యదర్శి బుల్లిరాజు

"అయితే మీ స్టేట్‌మెంట్లు, లెటర్సు, ఫోటోలు అన్నీ పత్రికలకు పంపించి మీరందరికీ వూరు పేరు కల్పించిన నన్ను అడుక్కుతోశారన్నమాట."

"అబ్బె అదేంలేదుగాని పాపం! ఏదో నువ్వు కూడా మరి కష్టపడి రెండు మూడువేల వోట్లు ఇప్పించు తరువాత చూద్దాం. నీకు తెలుసు గదా, కమ్యూనిస్టులు వోట్లిస్తారుగాని దమ్మిడీ యివ్వరు ఎవరికీ పెద్ద చిక్కేమిటంటే డబ్బు లేదయ్యా, వాళ్ళదగ్గిర మాదగ్గిర కూడా! ఏదో యీసారి సీటు వాళ్లకివ్వడానికి ఒప్పుకున్నారులే మా వాళ్లు"

"ఇంతకీ ఇప్పుడు నాకు నువ్విచ్చేమాట హామీ ఏమీ లేదంటావ్' స్పష్టంగా అడిగాడు పరంధామయ్య లేదని తల వూపాడు బుల్లిరాజు. చిరాకేసి పోయాడు పరంధామయ్య.

* * *

వారం రోజులు గడిచాయి. ఒక రోజు కాంగ్రెసు జాబితా ప్రకటించారు

"మోసం.. పచ్చిమోసం" పరుగెత్తుకుంటూ వచ్చి కిటికీ దగ్గిర నిలబడి హడావిడిగా అన్నాడు చలమయ్య

"ఏం? ఏం జరిగిందేమిటి! లోపలకురా" పిలిచాడు, పరంధామయ్య.

"చూశావా రెడ్డికిచ్చారు అంతా కులాభిమానం ప్రజాస్వామ్య వ్యతిరేకం" అదంటే ఏమిటో తన సివిక్స్ పాఠం వప్పగించాడు.

"నే చెప్పలా, ఆ కాంగ్రెసువాళ్లు ఒర్ది మోసగాళ్ళని. అందుకనే దూరంగా వుండి బెదిరించమంటే నా మాట వినక పార్టీ మార్చి కాంగ్రెసులో చేరావు క్షవరం చేశారు బాగా. చూడు ఎంత అప్రతిష్ఠో!"

"పోయిందేముంది! స్వతంత్రంగా నిలబడి మూడు వేల వోట్లు చీలుస్తాను వాళ్ళవి. తస్సాదియ్య సందులో కమ్యూనిస్టు గెలిస్తే బలే మజాగా వుంటుందిలే"

"అయితే ఎందుకొచ్చినట్లు నా దగ్గిరకు?" తీరికగా సిగరెట్ పొగ వదుల్తూ అడిగాడు పరంధామయ్య

"మరి నీ సంగతేమిటి పాపం? రెండువేలు దాకా వున్నట్లున్నాయి నీ క్రింద"

"నేను కూడా...."

"నిలబడతావా!" పూర్తికాక మునుపే ఆశ్చర్యంగా అన్నాడు.

"చేస్తేనే మంచిది అప్పటికీ కమ్యూనిస్టు గెలవడేమోనని మళ్ళీ అనుమానం."

"పి యస్. పి. వుందిగా సపోర్టు."

"వాళ్ల మొహం. ఉంటేమాత్రం వాళ్లు ఇప్పిస్తారుటయ్యా కమ్యూనిస్టులకి? నటన! అన్నీ కాంగ్రెసుకే అయినా పి. యస్ పి. క్రింద వున్న వెన్నిలే, ఐదువేలు దాటవేమో?"

"అయితే నువ్వు నిలబడటం ఖాయమే నంటావా?"

(తరువాయి 46-వ పేజీలో)